మంగళవారం 01 అక్టోబరు 2024

ఈ-పేపర్ తెలుగు డైలీ

# ఇయ్యాల్టి NEWS Local 2 GlobaL

https://epaper.eyyaltynews.com/




## విలేకరులు కావలెను

RNI NO T/TG/2024/1093

Cell : 7013794396

అతితక్కువ కాలంలో 65వేలకు పైగా రీడర్ల మనసు దోచుకున్న ఇయ్యాల్టి న్యూస్ లోకల్ 2 గ్లోబల్ ... ఈ పేపర్ డైలీ పత్రికలో పని చేయుటకు తెలంగాణ వ్యాప్తంగా విలేకరులు కావలెను. కనీస విద్యార్హత కలిగి జర్నలిజంపె ఆసక్తి, తెలుగులో టైప్ చేయగలవారై ఉండాలి. రాష్ట్రవ్యాప్తంగా అన్ని నియోజకవర్గాల వారిగా ఆర్సీ ఇన్‌చార్జీలతో పాటు అన్ని మండలాల వారిగా విలేకరులు కావలెను. అనుభవం ఉన్న వారికి ప్రాధాన్యత.. ఆసక్తి ఉన్న వారు వెంటనే సంప్రదించండి.

OFFICE ADDRESS
RRR MEDIA, PATELNGAR, AMBARPET, HYD-500013
email id.ramannews9@gmail.com





ప్రయాణికులకు టీజీఎస్ఆర్టీసీ గుడ్ న్యూస్... దసరాకు 6 వేల స్పెషల్ బస్సులు 2లో



ఇకపై ఆవు 'రాజ్యమాత'.. మహారాష్ట్ర ప్రభుత్వం సంచలన నిర్ణయం 3లో



వీడికి పైత్యం ముదిరింది.... సైన్ బోర్డ్ పైకెక్కి పుల్ అప్స్ ...? 3లో



'యా..యా..' ఏందీ..?.. ఇది కాఫీ షాప్ కాదు.. కోర్టు రూమ్.. న్యాయవాదిపై సీజేఐ ఆగ్రహం 3లో

# రాష్ట్రంలో డిజిటల్ హెల్త్‌కార్డులు

## ఫ్యామిలీ అంగీకారంపై సీఎం రేవంత్ కీలక ఆదేశాలు

ఇయ్యాల్టి న్యూస్, హైదరాబాద్, సెప్టెంబర్ 30: కుటుంబ డిజిటల్ కార్డుల జారీ కోసం 119 నియోజకవర్గాల్లో క్షేత్రస్థాయి పైలెట్ ప్రాజెక్టును సమర్థంగా చేపట్టాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశించారు. కుటుంబ డిజిటల్ కార్డులపై సచివాలయంలో సీఎం రేవంత్ రెడ్డి సమీక్ష నిర్వహించారు. సమీక్షలో మంత్రులు కొండా సురేఖ, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, సీఎం సలహాదారు వేం నరేందర్ రెడ్డి, సీఎస్ శాంతికుమారి, సీఎంవో ఉన్నతాధికారులు పాల్గొన్నారు. పైలట్ ప్రాజెక్టు చేపట్టే ప్రాంతాలు, సేకరించే వివరాలను సీఎంకు అధికారులు తెలిపారు.



ప్రతీ నియోజకవర్గం పరిధిలో ఒక పట్టణ, ఒక గ్రామీణ ప్రాంతాన్ని పైలట్ ప్రాజెక్టుగా ఎంచుకున్నట్లు వివరించారు. ఒక వేళ పూర్తిగా పట్టణ, నగర ప్రాంతాలున్న నియోజకవర్గమైతే రెండు వార్డులు, డివిజన్లు.. పూర్తిగా గ్రామీణ నియోజకవర్గమైతే రెండు గ్రామాల్లో చేయనున్నట్లు తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా 119 నియోజకవర్గాల్లోని 238 ప్రాంతాల్లో క్షేత్ర స్థాయి పరిశీలనను ఎలాంటి లోటుపాట్లు లేకుండా పూర్తి చేయాలని సీఎం రేవంత్ రెడ్డి ఆదేశించారు. వార్డులు, డివిజన్లలో జనాభా ఎక్కువగా ఉండే అవకాశం ఉన్నందున పరిశీలన బృందాల సంఖ్యను పెంచుకోవాలని సీఎం సూచించారు.

**కుటుంబసభ్యులు అంగీకరిస్తేనే కుటుంబ ఫొటో తీయాలి :**

పైలెట్ ప్రాజెక్టును ఎన్ని రోజులు చేస్తారని అధికారులను సీఎం అడిగారు. అక్టోబరు 3 నుంచి 7 వరకు అయిదు రోజుల పాటు చేపట్టనున్నట్లు సీఎంకు వివరించారు. ప్రభుత్వం వద్దనున్న రేషన్ కార్డు, పింఛను, రైతు భరోసా, రుణమాఫీ, బీమా, ఆరోగ్య శ్రీ, కంటి వెలుగు తదితర డేటాల ఆధారంగా ఇప్పటికే కుటుంబాలను గుర్తించినట్లు అధికారులు తెలిపారు. క్షేత్రస్థాయి పరిశీలనలో అధికారుల బృందాలు కుటుంబాలను నిర్ధారించడంతో పాటు, కొత్త సభ్యులను చేర్చి మరణించిన వారిని తొలగించనున్నట్లు అధికారులు సీఎంకు వివరించారు.

కుటుంబ సభ్యుల ఫొటో కూడా తీయనున్నట్లు అధికారులు తెలిపారు. అయితే కుటుంబ సభ్యులు అందరూ అంగీకరిస్తేనే కుటుంబం ఫొటో తీయాలని, అది ఆప్షనల్‌గా మాత్రమే ఉండాలని సీఎం ఆదేశించారు. కుటుంబ సభ్యులు ఒప్పుకోక పోతే ఫొటో తీసుకోవాల్సిన అవసరం లేదని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. క్షేత్ర స్థాయి పరిశీలన పైలట్ ప్రాజెక్టుకు ఉమ్మడి జిల్లాల నోడల్ అధికారులకు కలెక్టర్లు మార్గనిర్దేశం చేయాలని సీఎం చెప్పారు. కుటుంబ సభ్యుల వివరాల నమోదు, మార్పులు చేర్పుల విషయంలో జాగ్రత్తలు తీసుకోవాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధికారులకు సూచించారు. ఎటువంటి పొరపాట్లకు అవకాశం ఇవ్వొద్దని స్పష్టం చేశారు. పైలెట్ ప్రాజెక్టులో ఎదురైన సానుకూలతలు, ఇబ్బందులతో నివేదిక తయారు చేయాలని రేవంత్ రెడ్డి సూచించారు. నివేదికపై చర్చించి లోపాలను పరిష్కరించి అనంతరం పూర్తి స్థాయి క్షేత్ర స్థాయి పరిశీలన చేపడదామని సీఎం తెలిపారు.

## మూసీలో ఎలాంటి కూల్చివేతలు చేపట్టడం లేదు

### హైడ్రా కమిషనర్ రంగనాథ్ సంచలన ప్రకటన



ఇయ్యాల్టి న్యూస్, హైదరాబాద్, సెప్టెంబర్ 30: మూసీ నది పరీవాహక ప్రాంతాల్లో హైడ్రా ఎలాంటి కూల్చివేతలు చేపట్టడం లేదని హైడ్రా కమిషనర్ రంగనాథ్ స్పష్టం చేశారు. మూసీ నదికి ఇరువైపులా సర్వేలతో హైడ్రాకు సంబంధం లేదని, అక్కడి నివాసితులను హైడ్రా తరలించడం లేదన్నారు. అక్కడ ఎలాంటి కూల్చివేతలు హైడ్రా చేపట్టడంలేదని, మూసీ పరీవాహక ప్రాంతంలోని ఇళ్లపై హైడ్రా మార్కింగ్ చేయడంలేదన్నారు. మూసీ సుందరీకరణ ప్రత్యేక ప్రాజెక్టు అని, దీనిని మూసీ రివర్‌ఫ్రంట్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ చేపడుతోందన్నారు. ఈ విషయాలు సోమవారం హైడ్రా అధికార ఎక్స్ ఖాతా ద్వారా పంచుకున్నారు. కాగా, గత కొన్ని రోజులుగా మూసీ నదికి ఇరువైపు సర్వే చేపడుతున్నారని వివాదాస్పదంగా మారిన విషయం తెలిసిందే. ఈ ప్రాంతంలో సర్వే చేస్తున్న అధికారులు నదిలో కట్టిన నిర్మాణాలు, బఫర్ జోన్, ఎఫ్‌టీఎల్ పరిధిలో కట్టిన నిర్మాణాలకు మార్కింగ్ చేస్తున్నారని స్థానికులు ఆందోళన చేపట్టారు. పెద్ద ఎత్తున నిరసనలు తెలిపారు. దీంతో ఆ మార్కింగ్ ఆపేసినట్లు తెలిసింది. అయితే, మూసీ నది పరీవాహక ప్రాంతాల్లో కూల్చివేతలు ప్రచారంపై ప్రతిపక్షాలు ప్రభుత్వంపై తీవ్ర విమర్శలు చేశాయి.

### తెలంగాణ భవన్ వద్ద లొల్లి లొల్లి...

## కాంగ్రెస్, బీఆర్ఎస్ నువ్వా... నేనా ..?



ఇయ్యాల్టి న్యూస్, హైదరాబాద్, సెప్టెంబర్ 30: హైదరాబాద్‌లోని బీఆర్ఎస్ భవన్ వద్ద సోమవారం మధ్యాహ్నం ఉద్రిక్తత చోటు చేసుకుంది. మంత్రి కొండా సురేఖపై కొంతమంది బీఆర్ఎస్ నాయకులు సోషల్ మీడియాలో ఇష్టారీతిన పోస్టులు పెడుతున్నారంటూ కాంగ్రెస్ కార్యకర్తలు తెలంగాణ భవన్ వద్ద నిరసన తెలిపారు. ఈ సమయంలో ఇరుపార్టీల నేతలు, కార్యకర్తల మధ్య వాగ్వాదం చోటు చేసుకుంది. ఇది పరస్పరం దాడికి దారి తీసింది. ఘటనాస్థలికి చేరుకున్న పోలీసులు ఇరుపార్టీల వారిని చెదరగొట్టారు. పోలీసులు రంగ ప్రవేశం చేయడంతో పరిస్థితి అదుపులోకి వచ్చింది.

## నీ అయ్య జాగీరు అనుకున్నవా..!

### సీఎం రేవంత్‌పై కేటీఆర్ గరం గరం..



**ఇయ్యాల్టి న్యూస్, హైదరాబాద్, సెప్టెంబర్ 30:** సీఎం రేవంత్‌రెడ్డిపై కేటీఆర్ ఆగ్రహం వ్యక్తం చేస్తారు. దశాబ్దాలుగా నివాసం ఉంటున్న వారి ఇండ్లను కూలగొడుతామంటే.. నీ అయ్య జాగీరు కాదంటూ బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ మండిపడ్డారు. తెలంగాణ భవన్‌లో మీడియా సమావేశం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ.. 'ఇవాళ హైడ్రా కూల్చివేతల విషయంలో హైకోర్టులో కొంత రిలీఫ్ వచ్చిందన్నారు. 'హైడ్రా కమిషనర్ ప్రభుత్వ అధికారి అన్న విషయాన్ని గుర్తు పెట్టుకోవాలి. మీరు మాట్లాడే మాటలు నేను కూడా విన్నాను. హైడ్రాను అడ్డుకుంటే భవిష్యత్‌లో హైదరాబాద్ మునిగేపోతదని మాట్లాడుతున్నరు. వీళ్లు లేనప్పుడు హైదరాబాద్ లేనే లేదు.. వీళ్లు వచ్చినంకనే హైదరాబాద్‌ను చక్కదిద్దుతున్నం అన్నట్లుగా బిల్డప్ ఇస్తున్నరు. మీరు విధ్వంసం చేయకపోతే చాలు. ఉన్న హైదరాబాద్‌ను ఉన్నట్లుగా ఉంచితే సరిపోతుంది. ఉన్న కంపెనీలు ఉంచండి. రియలెస్టేట్ రంగాన్ని దెబ్బతీయొద్దు. హైడ్రా దెబ్బకి ఇప్పటికే రిజిస్ట్రేషన్ ఆదాయం తగ్గింది. రూ.1150కోట్లు ఉన్నది రూ.750కోట్లకి పడిపోయింది. కొనుగోలుదారులు, పెట్టుబడిదారులు భయపడుతున్నారు. అక్రమ నిర్మాణాలను మొదట్లోనే అడ్డుకోండి. 50 సంవత్సరాల కింద కట్టినవాటిని కూలగొడుతమంటే నీ అయ్యజాగీరు కాదని తెలియజేస్తున్నాం. క్షేత్రస్థాయి పర్యటనకు వెళున్నాం. రేపు అంబర్‌పేట, తర్వాత ఎల్‌బీనగర్ సహా అన్ని నియోజకవర్గాల్లో పర్యటిస్తాం. పాతబస్తీలోని అన్ని ప్రాంతాల్లోనూ పర్యటిస్తాం' అన్నారు.

# తెలంగాణ డీఎస్సీ ఫలితాలు విడుదల

## ఈనెల 9న నియామక పత్రాల అందజేత



ఇయ్యాల్టి న్యూస్, హైదరాబాద్, సెప్టెంబర్ 30: తెలంగాణ డీఎస్సీ ఫలితాలను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విడుదల చేశారు. సోమవారం సచివాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో రిజల్ట్స్?ను రిలీజ్ చేశారు. మొదటగా జనరల్ ర్యాంక్ లిస్ట్‌ను ఆయన విడుదల చేశారు. మార్చి 1న 11,062 పోస్టుల భర్తీకి డీఎస్సీ నోటిఫికేషన్ విడుదల కాగా, జులై 18 నుంచి ఆగస్టు 5 వరకు పరీక్షలు నిర్వహించిన సంగతి తెలిసిందే. ఈ పరీక్షలకు 2.45 లక్షల మంది హాజరయ్యారు. డీఎస్సీ ఫలితాలు కేవలం 55 రోజుల్లోనే ఇచ్చామని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. 1:3 నిష్పత్తిలో సర్టిఫికేట్ వెరిఫికేషన్ ఉంటుందని తెలిపారు. దసరాలోపు ఎల్బీ స్టేడియంలో నియామకపత్రాలు అందజేస్తామని హామీ ఇచ్చారు. పదేళ్లలో గత ప్రభుత్వం ఒకే డీఎస్సీ ఇచ్చిందని అది కూడా 7వేల పోస్టులతో నోటిఫికేషన్ ఇచ్చిందని గుర్తుచేశారు. టీఎస్‌పీఎస్సీని ప్రక్షాళన చేశామని తెలిపారు. త్వరలోనే గ్రూప్ 1 పరీక్షలు నిర్వహించి ఫలితాలు ఇస్తామని స్పష్టం చేశారు.

**కాంగ్రెస్ ప్రభుత్వ వచ్చాక 11వేల పోస్టులతో మరో నోటిఫికేషన్**

ఏడాది క్రితం సెప్టెంబర్‌లో గత ప్రభుత్వం సుమారు ఐదువేలకుపైగా పోస్టులతో డీఎస్సీ నోటిఫికేషన్ ఇచ్చింది. అయితే వివిధ కారణాలతో పోస్టులు భర్తీ కాలేదు. రాష్ట్రంలో కొత్త ప్రభుత్వం కొలువుదీరిన తర్వాత ఫైనాన్స్ విభాగం ఆమోదించిన 5,976 పోస్టులకు పాత వాటిని జతచేసి మొత్తం 11,056 పోస్టులతో ఫిబ్రవరి 29న డీఎస్సీ నోటిఫికేషన్ విడుదల చేసింది. ఇందులో 2,629 స్కూల్ అసిస్టెంట్ , 727 భాషా పండితులు, 182 పీఈటీ, 6,508 ఎస్జీటీ, ప్రత్యేక కేటగిరిలో స్కూల్ అసిస్టెంట్ పోస్టులు 220, 796 ఎస్జీటీ పోస్టులతో నోటిఫికేషన్ విడుదల చేశారు. మొత్తం 14 జిల్లాల్లో 56 ఎగ్జామ్ సెంటర్‌లను ఏర్పాటు చేశారు. రోజుకు రెండు విడతల చొప్పున టీచర్ పరీక్షలు నిర్వహించారు.

**16 ఏళ్ల నిరీక్షణకు తెర - 2008 డీఎస్సీ అభ్యర్థులకు కాంట్రాక్ట్ జాబ్**

కేవలం 55 రోజుల్లోనే డీఎస్సీ ఫలితాలు ఇచ్చాం. 1:3 నిష్పత్తిలో సర్టిఫికెట్ వెరిఫికేషన్ ఉంటుంది. అక్టోబర్ 9న ఎల్బీ స్టేడియంలో నియామక పత్రాలు ఇస్తాం. పదేళ్లలో గత ప్రభుత్వం ఒకే డీఎస్సీ ఇచ్చింది. గత ప్రభుత్వం 7 వేల పోస్టులతో ఒకే నోటిఫికేషన్ ఇచ్చింది. టీఎస్‌పీఎస్సీని ప్రక్షాళన చేశాం. త్వరలోనే గ్రూప్ 1 పరీక్షలు నిర్వహించి ఫలితాలు ఇస్తాం.

– సీఎం రేవంత్ రెడ్డి

## ఇందిరా పార్క్‌వద్ద బీజేపీ రైతు దీక్ష

### రైతుల హామీలు నెరవేర్చాలని డిమాండ్



ఇయ్యాల్టి న్యూస్, హైదరాబాద్, సెప్టెంబర్ 30: రైతు రుణమాఫీ వివరాలను కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా పోర్టల్‌లో పెట్టాలని బీజేపీ నేతలు డిమాండ్ చేశారు. రైతులకు కాంగ్రెస్ ఇచ్చిన హామీలు నెరవేర్చే వరకు పోరాటం ఆగదని స్పష్టం చేశారు. సోమవారం రైతు హామీల సాధన కోసం బీజేపీ ప్రజా ప్రతినిధులు హైదరాబాద్ ఇందిరా పార్క్ ధర్నాచౌక్ వద్ద ఆ పార్టీ ఎంపీలు, ఎమ్మెల్యేలు 24 గంటల దీక్ష చేపట్టారు. ఇందిరాపార్క్ ధర్నాచౌక్‌లో రైతు హామీల సాధన దీక్ష పేరుతో బీజేపీ ప్రజా ప్రతినిధులు నిరసన దీక్ష చేపట్టారు. ఆ పార్టీ ఎంపీలు ఈటల రాజేందర్, డీకే.అరుణ, రఘునందన్ రావు, ధర్మపురి అర్వింద్, గోడెం నగేష్, కొండా విశ్వేశ్వర్ రెడ్డి, ఎమ్మెల్యేలు ఏలేటి మహేశ్వర్ రెడ్డి, రామారావుపటేల్, ధన్ పాల్ సూర్యనారాయణ గుప్తా, పాల్వాయి హరీష్ బాబు దీక్షలో కూర్చున్నారు. రైతులకు కాంగ్రెస్ ఇచ్చిన హామీల అమలుపై తీవ్రంగా స్పందించారు.మరోవైపు రాష్ట్ర అధ్యక్షుడు కిషన్ రెడ్డి, బండి సంజయ్, లక్ష్మణ్ ఈ దీక్షకు సంఘీభావం తెలిపేందుకు రాకపోవడం గమనార్హం. ఇక పార్టీకి సంబంధించిన ఎనిమిది మంది ఎమ్మెల్యేల్లో ముగ్గురు శాసనసభ్యులు గైర్హాజరయ్యారు. ఆదిలాబాద్ ఎమ్మెల్యే పాయల్ శంకర్, కామారెడ్డి ఎమ్మెల్యే కాటిపెల్లి వెంకటరమణారెడ్డి, గోషామహల్ ఎమ్మెల్యే రాజాసింగ్ నిరసన దీక్షకు హాజరుకాలేదు.రుణమాఫీ ప్రజా పోర్టర్‌లో పెట్టాలి : కాంగ్రెస్ అధికారంలో వచ్చాక వెయ్యి మందికి పైగా రైతులు ఆత్మహత్య చేసుకున్నారని బీజేపీ శాసనసభా పక్ష నేత ఏలేటి మహేశ్వర్‌రెడ్డి ఆరోపించారు. రేవంత్ రెడ్డికి దమ్ముంటే రుణమాఫీ ఎంత చేశారో ప్రజా పోర్టర్‌లో పెట్టాలని ఎంపీ ఈటల రాజేందర్ డిమాండ్ చేశారు. అధికారం పదేళ్లలో బీఆర్ఎస్ ఎంత అపఖ్యాతి మూటకట్టుకుందో పది నెలల్లో కాంగ్రెస్ అంతే మూటకట్టుకుందని ఎంపీ రఘునందన్‌రావు విమర్శించారు. మంగళవారం ఉదయం 11 గంటల వరకు బీజేపీ ప్రజాప్రతినిధుల నిరసన దీక్ష కొనసాగనుంది. దీక్షకు రాష్ట్రంలోని అన్ని జిల్లాల నుంచి ఆ పార్టీ నాయకులు తరలి వచ్చి సంఘీభావం తెలిపారు.

## మళ్లీ ఢిల్లీకి సీఎం రేవంత్ రెడ్డి..



**ఇయ్యాల్టి న్యూస్, హైదరాబాద్, సెప్టెంబర్ 30:** ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మరోసారి ఢిల్లీ కి వెళ్లారు. సోమవారం రాత్రి బేగంపేట విమానాశ్రయం నుంచి ప్రత్యేక విమానంలో హస్తినకు వెళ్లారు. నేడు పలువురు పార్టీ పెద్దలతో సమావేశం కానున్నారు. మంత్రివర్గ విస్తరణ, నామినేటెడ్ పదవుల భర్తీపై చర్చించనున్నారు. పార్టీ సంస్థాగత ప్రధాన కార్యదర్శి కేసీ వేణుగోపాల్‌తో భేటీలో టీపీసీసీ కార్యవర్గంపైనా చర్చించనున్నారు. అంతేకాదు.. ఇటీవల అస్వస్థతకు గురైన ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గేను పరామర్శించనున్నారు. ఇదిలా ఉండగా.. మంత్రివర్గ విస్తరణలో ఈసారి ఎవరికి అవకాశం దక్కుతుందో అని నేతల్లో ఉత్కంఠ నెలకొంది. దసరాలోపు మంత్రి వర్గాన్ని చేపట్టాలని సీఎం రేవంత్ రెడ్డి చూస్తున్నారట.

## చార్మినార్‌ని కూల్చమంటే కూల్చేస్తారా?

### రంగనాథ్‌పై హైకోర్టు సీరియస్



**ఇయ్యాల్టి న్యూస్, హైదరాబాద్, సెప్టెంబర్ 30:** చార్మినార్‌ని కూల్చివేయమని ఎమ్మార్వో చెబితే మీరు కోల్చేస్తారా? అంటూ హైడ్రా కమిషనర్ రంగనాథ్‌పై హైకోర్టు ఆగ్రహం వ్యక్తం చేసింది. హైడ్రా కూల్చివేతలపై యాజమాన్యాలు హైకోర్టును ఆశ్రయించిన సంగతి తెలిసిందే. బాధితుల పిటిషన్‌ను ధర్మాసనం సోమవారం విచారించింది. హైడ్రా కూల్చివేతలపై హైడ్రా కమిషనర్ రంగనాథ్ హైకోర్టుకు వర్చువల్‌గా హాజరై వివరణ ఇచ్చారు. అయితే విచారణ సందర్భంగా హైడ్రా కమిషనర్ రంగనాథ్‌పై హైకోర్టు ఆగ్రహం వ్యక్తం చేసింది. హైడ్రాకు చట్టబద్ధత ఏంటో చెప్పాలని కమిషనర్ ప్రశ్నించింది.ఎమ్మార్వో ఆదేశాలు మేరకే కూల్చామని కమిషనర్ రంగనాథ్ సమాధానం చెప్పడంతో.. హైకోర్టు సీరియస్ అయ్యింది. అయితే చార్మినార్‌ని కూల్చివేయమని ఎమ్మార్వో చెబితే మీరు కూల్చేస్తారా? అని నిలదీసింది.. ఇక, విచారణ సందర్భంగా అమీన్‌పూర్ తహసీల్దార్ వివరణపై సంతృప్తి చెందని హైకోర్టు న్యాయమూర్తి.. ఆదివారం నాడు ఎలా కూలుస్తారని ఎమ్మార్వో పై ఆగ్రహం వ్యక్తం చేశారు.. భవనాన్ని 48 గంటల్లో ఖాళీ చేయాలని నోటీసు ఇచ్చి.. 40 గంటల్లోపే భవనాన్ని ఎలా కూలుస్తారు..? అని నిలదీసింది.. ఇలా కూల్చివేతలు చేస్తే ఇంటికి వెళ్లిపోతారంటూ ఎమ్మార్వోను హెచ్చరించింది.. మరోవైపు.. నేనడిగిన ప్రశ్నకు మాత్రమే సమాధానం చెప్పండి%ా% జంప్ చేయకండి. అమీన్ పూర్ గురించి మాత్రమే మాట్లాడండి.. అంతేకానీ.. కావూరి హిల్స్ గురించి నేను అడగలేదు.. అంటూ హైడ్రా కమిషనర్ కు చురకలు అంటించింది హైకోర్టు.. ఇక, కోర్టు పరిధిలోని భవనాలను హైడ్రా కూల్చివేయడంపై గత విచారణలో హైకోర్టు ఆగ్రహం వ్యక్తం చేసిన సంగతి తెలిసిందే. కోర్టుకు హాజరుకావాలని హైడ్రా కమిషనర్‌కు కోర్టు నోటీసులు జారీ చేయడంతో రంగనాథ్ ఈరోజు వర్చువల్ ద్వారా విచారణకు హాజరయ్యారు.

ఈ-పేపర్ తెలుగు డైలీ

ఇయ్యాల్టి NEWS Local 2 GlobaL

https://epaper.eyyaltynews.com/

మంగళవారం 01 అక్టోబరు 2024



## నేడు అంబర్ పేటలో కేటీఆర్ పర్యటన.. మూసీ నివాసితులు హాజరు కావాలి: ఎమ్మెల్యే కాలేరు



ఇయ్యాల్టి న్యూస్, అంబర్ పేట, సెప్టెంబర్ 30: అంబర్ పేట లోని మూసీ నివాసితులు భయాందోళలకు గురికావద్దని, వారికి బీఆర్ఎస్ పార్టీ అండగా ఉంటుందని అంబర్ పేట ఎమ్మెల్యే కాలేరు. వెంకటేశ్ హామీ ఇచ్చారు. సోమవారం అంబర్ పేట డివిజన్ దుర్గానగర్, గోల్నాక డివిజన్ కమలానగర్ తదితర మూసీ పరివాహక ప్రాంతాల్లో అక్కడి నివాసితులను కలిసి ఆయన మాట్లాడారు. అంబర్ పేట మూసీ పరివాహక ప్రాంతాల నివాసితులు తమ ఇండ్లను హైడ్రా కూల్చుతారని భయాందోళనకు గురి కావద్దనిని ఆయన సూచించారు. బీఆర్ఎస్ పార్టీ హైడ్రా బాధితులకు అన్ని విధాలుగా అండగా ఉంటుందని హామీ ఇచ్చారు. ఈ రోజు ఉదయం 10. గంటలకు బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అంబర్ పేట మూసీ పరివాహక ప్రాంతాల్లో పర్యటిస్తారని ఆయన తెలిపారు. మూసీ నివాసితులు అందరూ హాజరై తమ గోడు వెల్లబుచ్చుకోవాలని ఆయన కోరారు. మూసీ పరివాహక ప్రాంత బాధితులను అన్ని విధాలుగా అదుకునేందుకు బీఆర్ఎస్ పార్టీ ప్రత్యేక కార్యచరణ రూపొందించిందని ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్ తెలిపారు.

## తిరుమల లడ్డూపై సుప్రీం కీలక వ్యాఖ్యలు

### ఈనెల 3కు విచారణ వాయిదా





ఇయ్యాల్టి న్యూస్, ఏపీ, సెప్టెంబర్ 30: తిరుమల లడ్డూ కల్తీ వ్యవహారంపై సుప్రీంకోర్టు కీలక వ్యాఖ్యలు చేసింది. విచారణ జరగకముందే కల్తీ జరిగిందని ప్రకటన చేయడం భక్తుల మనోభావాలు దెబ్బతీస్తుందని పేర్కొంది. ఈ సందర్భంగా ఇరువాదనలు విన్న కోర్టు కనీసం దేవుడినైనా రాజకీయాల నుంచి దూరం పెట్టాలని సూచించింది. దాదాపు గంటపాటు సాగిన వాదనలు విన్న కోర్టు తదుపరి విచారణను ఈ నెల 3వ తేదీకి వాయిదా వేసింది. తిరుమల లడ్డూలో కల్తీ జరిగిందని ఏపీ ప్రభుత్వం చేసిన ఆరోపణల మేరకు వైసీపీ రాజ్యసభ సభ్యుడు, టీటీడీ మాజీ చైర్మన్ వైవీ సుబ్బారెడ్డి , బీజేపీ నాయకుడు , న్యాయవాది సుబ్రహ్మణ్యస్వామి సహ పలువురు న్యాయవాదులు సుప్రీం కోర్టులో వేసిన పిటిషన్ పై సోమవారం విచారణ జరిగింది. ఏపీ ప్రభుత్వం తరఫున సిద్ధార్థ లూథ్రా వాదనలు వినిపించారు.లడ్డూలో నాణ్యత లోపం ఉందని భక్తులు ఫిర్యాదు చేయడంతో టీటీడీ అధికారులు తనిఖీలు నిర్వహించి నెయ్యిని సరఫరా చేస్తున్న ఏఆర్ ఫుడ్స్ ట్యాంకర్లను పరిశీలించి టెస్టింగ్‌కు పంపించారని వివరించారు. అక్కడి నుంచి వచ్చిన రిపోర్టు ఆధారంగా కల్తీ జరిగిందని గుర్తించారని తెలిపారు. స్పందించిన ధర్మాసనం ఏదైనా అనుమానం ఉన్నప్పుడు సెకండ్ ఒపీనియన్ ఎందుకు తీసుకోలేదని ప్రశ్నించారు. నెయ్యి కల్తీ జరిగినట్టు గుర్తించిన తర్వాత , తయారైన లడ్డూలను టెస్టింగుకు పంపారా, లడ్డూలో కల్తీ జరిగిందని నిర్ధారించారా అంటూ ప్రశ్నల వర్షం కురిపించారు. కల్తీ నెయ్యితో లడ్డూలు తయారు చేసినట్లు ఆధారాలు లేవని స్పష్టం చేశారు. మైసూర్, గజియాబాద్ ల్యాబ్‌ల నుంచి ఎందుకు సెకండ్ ఒపీనియన్ తీసుకోలేదుని, నెయ్యి కల్తీ జరిగినట్లు సాక్ష్యం చూపించాలని ఆదేశించారు.

## మానసిక వికలాంగులకు సేవ చేయడం ఓ వరం

### మంత్రి సీతక్క



ఇయ్యాల్టి న్యూస్, తిమ్మాపూర్, సెప్టెంబర్ 30: మానసిక వికలాంగులకు సేవ చేయడం వరంలాంటిదని, మానసిక వికలాంగుల పాఠశాలలో మౌలిక వసతులు కల్పనకు కృషి చేస్తానని పంచాయతీ రాజ్, స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్క అన్నారు. సోమవారం తిమ్మాపూర్ మండలం ఎల్ఎండీ కాలనీ లోని మానసిక వికలాంగుల పాఠశాల వార్షికోత్సవానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న మంత్రి మాట్లాడుతూ స్వాతంత్ర్య సమరయోధుల ట్రస్ట్ ఆధ్వర్యంలో మానసిక వికలాంగుల పాఠశాల నడుస్తుండడం హర్షనీయమని పేర్కొన్నారు. పాఠశాలలో విద్యా బుద్దులతో పాటు వృత్తి నైపుణ్యం నేర్పించడం గొప్ప విషయమని అన్నారు. ఫిజియో థెరపీ , మానసిక అంశాల పై వారికి మంచి శిక్షణ ఇవ్వడం హర్షనీయం అని పేర్కొన్నారు. స్కూల్ కి బస్సు ఏర్పాటు చేస్తామని, అది ప్రభుత్వం ద్వారా నిర్వహణ జరిగేలా చూస్తామని అన్నారు. పాఠశాల ఆవరణలో మొక్కలు నాటడం , కూర్చోవడానికి బెంచేస్ ఏర్పాటు చేయాలన్నారు. పాఠశాలలోని పిల్లలకు శారీరక దృఢత్వం కూడా పెంచాలని కోరారు. అనంతరం విద్యార్థుల ఆధ్వర్యంలో నిర్వహించిన పలు సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. కార్యక్రమంలో రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, కలెక్టర్ పమేలా సత్పతి, ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ, సీపీఐ రాష్ట్ర నాయకుడు చాడ వెంకట్ రెడ్డి, పాఠశాల నిర్వాహకులు పాల్గొన్నారు.

## ప్రయాణికులకు మెట్రో గుడ్‌న్యూస్..

### ఆ ఆఫర్లు 2025 వరకు పొడిగింపు



ఇయ్యాల్టి న్యూస్, హైదరాబాద్, సెప్టెంబర్ 30: హైదరాబాద్ మెట్రో రైలులో ప్రయాణికుల సౌకర్యార్థం ఆఫర్లను పొడిగిస్తున్నట్లు ఎల్? అండ్? టీ మెట్రో యాజమాన్యం ప్రకటించింది. మెట్రో రైలులో సూపర్ సేవర్-59, స్టూడెంట్ పాస్, సూపర్? సేవర్ ఆఫ్ పీక్ అవర్ ఆఫర్లను 2025 మార్చి 31 వరకు పొడిగిస్తున్నట్లు హైదరాబాద్ మెట్రో ఎండీ కేవీబీ రెడ్డి తెలిపారు. సెలవు రోజుల్లో కేవలం రూ.59కే అపరిమిత ప్రయాణాన్ని ఆస్వాదించవచ్చని పేర్కొన్నారు. విద్యార్థులు 20 ట్రిప్పులకు చెల్లించి 30 ట్రిప్పులు పొందే ఆఫర్ స్టూడెంట్ పాస్ ఆఫర్ కొనసాగుతుందన్నారు. అలాగే రద్దీ లేని సమయాల్లో స్మార్ట్ కార్డులపై 10 శాతం తగ్గింపుతో ప్రయాణించే పీక్ ఆఫర్ కూడా పొడిగిస్తున్నట్లు ఎల్ అండ్ టీ ప్రకటించింది. ఈ పొడిగింపు మెట్రో ప్రయాణికుల్లో మరింత ఉత్సాహాన్ని ఇస్తుందని ఎండీ కేవీబీ రెడ్డి తెలిపారు. అక్టోబరు 6 నుంచి నాగోలు, మియాపూర్ మెట్రో స్టేషన్లలో నామ మాత్రపు చెల్లింపులతో పార్కింగ్ ఫీజు వసూలు చేయనున్నట్లు ప్రకటించారు. ప్రయాణికుల సౌలభ్యం, భద్రత కోసం నామ మాత్రం రుసుము వసూలు చేస్తున్నట్లు కేవీబీ రెడ్డి వెల్లడించారు.

## జపాన్‌లో భట్టి మూడు రోజుల పర్యటన



ఇయ్యాల్టి న్యూస్, హైదరాబాద్, సెప్టెంబర్ 30: వారం రోజుల అమెరికా పర్యటన తర్వాత రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి , ఇంధన శాఖ మంత్రి శ్రీ భట్టి విక్రమార్క మల్లు మూడు రోజుల పర్యటనకు జపాన్ చేరుకున్నారు. సోమవారం మధ్యాహ్నం హానిడా విమానాశ్రయంలో భారత రాయబార కార్యాలయ ప్రతినిధులు అజయ్ సేథి, మధుసూదన్, అమన్ ఆకాష్ ఆయనకు స్వాగతం పలికారు. ఆయనతోపాటు రాష్ట్ర బృందం లో ఆర్థిక శాఖ ప్రత్యేక ముఖ్య కార్యదర్శి కే రామకృష్ణ రావు, ఇంధన శాఖ కార్యదర్శి డి. రోనాల్డ్ రోస్, సింగరేణి సిఎండి ఎన్ .బలరామ్ ఈ పర్యటన లో పాల్గొంటున్నారు. పర్యావరణహిత పరిశ్రమలు, అత్యాధునిక మైనింగ్ సంబంధిత టెక్నాలజీ, గ్రీన్ హైడ్రోజన్ ప్లాంట్ల ఏర్పాటు తదితర అంశాల పరిశీలనకై ఈ బృందం జపాన్ లోని పలు ప్రముఖ పరిశ్రమలను సందర్శించడంతోపాటు వివిధ దిగ్గజ కంపెనీలతో సమావేశాలు నిర్వహించనున్నది. అభివృద్ధి పథంలో ముందుకు పోతున్న తెలంగాణ రాష్ట్రంలో పునరుత్పాదక విద్యుత్తు పరిశ్రమలకు తోడ్పాటు, వివిధ పరిశ్రమల్లో భాగస్వామ్యం వంటి అంశాలపై రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి ఆ దేశ ప్రముఖ కంపెనీల, పారిశ్రామికవేత్తలతో చర్చించనున్నారు.

## 'హైడ్రా' పేరిట రేవంత్ ప్రభుత్వం వసూళ్లు.. బండి సంజయ్ సంచలన వ్యాఖ్యలు!



ఇయ్యాల్టి న్యూస్, కరీంనగర్, సెప్టెంబర్ 30: హైదరాబాద్ నగరంలో అక్రమ నిర్మాణాలపై ప్రధానంగా చెరువుల ఆక్రమణలపై హైడ్రా ఉక్కుపాదం మోపుతున్న విషయం తెలిసిందే. నిత్యం నగరంలో ఎక్కడో ఒకచోట కూల్చివేతలు చేపడుతూ వార్తల్లో నిలుస్తోందీ సంస్థ. అయితే, తాజాగా హైడ్రాపై కేంద్ర హెూంశాఖ సహాయ మంత్రి, బీజేపీ నేత బండి సంజయ్ సంచలన ఆరోపణలు చేశారు. బీఆర్ఎస్ పార్టీ కాళేశ్వరం ప్రాజెక్టు పేరుతో వేల కోట్లు కూడబెట్టినట్లే ఇప్పుడు కాంగ్రెస్ సర్కార్ కూడా హైడ్రా పేరిట వేల కోట్లు దండుకుంటోందని ఆరోపించారు. సోమవారం కరీంనగర్‌లో ఆయన విలేకర్లతో మాట్లాడుతూ ఈ సంచలన వ్యాఖ్యలు చేశారు. ఇంకా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర పార్టీ అధ్యక్షుడు, కేంద్రమంత్రి కిషన్ రెడ్డి నేతృత్వంలో పేదల తరఫున నిలబడి పోరాడతామని అన్నారు. బీజేపీ ఎప్పుడూ పేదల పక్షానే ఉంటుందన్న ఆయన.. వారి కోసం ఒంటరిగానే పోరాటం చేస్తామని తెలిపారు. ఇక కరీంనగర్‌లో విలీన గ్రామాలపై కూడా స్పందించిన మంత్రి గ్రామాలను విలీనం చేసే ముందు ప్రభుత్వం స్థానికుల అభిప్రాయం తీసుకోవాలని చెప్పారు. అలాగే తమిళనాడులో సీఎం ఎంకే స్టాలిన్ తనయుడు ఉదయనిధి స్టాలిన్‌కు ఉప ముఖ్యమంత్రి పదవి కట్టబెట్టడాన్ని విమర్శించారు. తాము ఇలాంటి వాటిని తీవ్రంగా ఖండిస్తున్నామని అన్నారు. ఈ తరహా వారసత్వ రాజకీయాలు ప్రజా ప్రభుత్వాలకు మంచిది కాదని హితవు పలికారు.

## ప్రయాణికులకు టీజీఎస్ఆర్టీసీ గుడ్ న్యూస్


### దసరాకు 6 వేల స్పెషల్ బస్సులు



ఇయ్యాల్టి న్యూస్, హైదరాబాద్, సెప్టెంబర్ 30: దసరా పండుగను పురస్కరించుకుని, టీజీఎస్ఆర్టీసీ 6 వేల ప్రత్యేక బస్సులను అందుబాటులో ఉంచనుంది. ఈ ప్రత్యేక బస్సులు ప్రస్తుత ప్రయాణికుల అవసరాలను తీర్చేందుకు, వివిధ ప్రాంతాలకు మరింత సౌకర్యంగా ప్రయాణం చేసేందుకు సర్వసాధారణమైన మార్గాల్లో నడుపుతారు. ప్రయాణికులు ఆన్‌లైన్ లేదా బస్సు స్టేషన్‌ల ద్వారా టిక్కెట్లు బుక్ చేసుకోవచ్చు. ఈ ప్రత్యేక సేవలు దసరా సమయంలో అనేక మందికి ప్రయోజనకరంగా ఉంటాయి, తద్వారా వారు ఈ పండుగను సుఖంగా జరుపుకోగలుగుతారు. అయితే.. హైదరాబాద్ శివారు నుంచి దసరాకు ప్రత్యేక బస్సులు ఏర్పాటు చేస్తున్నట్లు టీజీఎస్ఆర్టీసీ ఎండీ వీసీ సజ్జనార్ తెలిపారు. ఓఆర్ఆర్ మీదుగా విజయవాడ, బెంగళూరుకు సర్వీసులు అందుబాటులో ఉంచనున్నట్లు ఆయన తెలిపారు. కరీంనగర్, నిజామాబాద్ మార్గాల్లో ఎలక్ట్రిక్ సూపర్ లగ్జరీ బస్సులు అందుబాటులో ఉండనున్నట్లు సజ్జనార్ వెల్లడించారు. ప్రయాణికుల రాకపోకలకు ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకుంటున్నామని సజ్జనార్ పేర్కొన్నారు.

## ఏపీ పోలీసు ఉన్నతాధికారులతో సీఎం కీలక సమీక్ష..

### ఆ కేసుల్లో దర్యాప్తుపై ఆరా..




ఇయ్యాల్టి న్యూస్, ఏపీ, సెప్టెంబర్ 30: ఆంధ్రప్రదేశ్‌లో కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత కొన్ని కీల కేసులపై దర్యాప్తు చేపట్టింది.. అయితే, ఆ దర్యాప్తులో ఇప్పటి వరకు సాధించిన పురోగతి ఏంటి? అంటూ ఆరా తీశారు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు.. సోమవారం పోలీసు శాఖ ఉన్నతాధికారులతో కీలక సమీక్ష సమావేశం నిర్వహించారు.. ఈ సమావేశానికి డీజీపీ సీఎస్ సహా వివిధ దర్యాప్తు సంస్థల అధినేతలతో సమీక్ష నిర్వహించారు సీఎం.. ఈ సమీక్షలో హెూం శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ కుమార్ విశ్వజిత్, సీఐడీ చీఫ్ రవిశంకర్ అయ్యన్నార్, విజిలెన్స్ చీఫ్ హరీష్ కుమార్ గుప్త పాల్గొన్నారు..ఇక, మద్యం, గనులు, ఫైబర్ నెట్, భూ కబ్జాలు, మదనపల్లె ఫైల్స్ వంటి వాటిల్లో దర్యాప్తు పురోగతిపై చర్చించారు సీఎం చంద్రబాబు.. ఇప్పటికే ఏపీఎండీసీ మాజీ ఎండీ వెంకట్రామిరెడ్డిని అరెస్ట్ చేశామని సీఐడీ అధికారులు సీఎం దృష్టికి తీసుకెళ్లారు.. మరోవైపు.. మద్యం, ఫైబర్ నెట్ భూ కబ్జాల కేసుల్లో దర్యాప్తు ఎంత వరకు వచ్చిందని ఆరా తీశారు సీఎం చంద్రబాబు. ఏపీ బెవరేజెస్ మాజీ ఎండీ వాసుదేవ రెడ్డి అవినీతి వ్యవహారంపై విచారణపై సమీక్షలో ప్రస్తావించారు.. మదనపల్లెలో తగులబడిన ఫైళ్లు ఘటన దర్యాప్తు ఎంత వరకు వచ్చిందని ప్రశ్నించారు.. దర్యాప్తు వేగవంతం చేయాలని అధికారులను ఆదేశించారు సీఎం చంద్రబాబు.. మరోవైపు.. దర్యాప్తు సంస్థల అధినేతలతో సీఎం చంద్రబాబు సమావేశం కొనసాగుతోంది..


## రాహుల్ గాంధీకి హరీష్ రావు లేఖ..

### తెలంగాణలో బుల్డోజర్ రాజ్యం నడుస్తోందంటూ..



ఇయ్యాల్టి న్యూస్, హైదరాబాద్, సెప్టెంబర్ 30: తెలంగాణలో బుల్డోజర్ రాజ్యం నడుస్తుందంటూ లోక్‌సభ ప్రతిపక్ష నేత, కాంగ్రెస్ జాతీయ నాయకులు రాహుల్ గాంధీకి మాజీ మంత్రి హరీశ్ రావు బహిరంగ లేఖ రాశారు. తెలంగాణలో డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ రచించిన రాజ్యాంగం ఆధారంగా కాకుండా, అధికార దుర్వినియోగంతో దుర్మార్గ, దుష్ట పాలన నడుస్తుందని ఆయన పేర్కొన్నారు. తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం మానవత్వాన్ని, న్యాయాన్ని బుల్డోజర్ కింద తొక్కి అణచివేస్తూ, రాజ్యాంగ విరుద్ధ చర్యలకు పాల్పడుతున్నట్లు లేఖలో విమర్శించారు.మూసి రివర్ ఫ్రంట్, హైడ్రా ప్రాజెక్టుల విషయంలో హైకోర్టు చేసిన వ్యాఖ్యలే దీనికి నిదర్శనమన్నారు. తమ పార్టీ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో నడుస్తున్న నిరంకుశ పాలనకు బుల్డోజర్ ప్రతీకగా మారిందన్నారు. అది తెలంగాణలో పౌరహక్కులను నిరంతరం ధిక్కరిస్తోందన్నారు. హైడ్రా, మూసి రివర్ ఫ్రంట్ ప్రాజెక్టుల పేరుతో పేద, మధ్యతరగతి కుటుంబాలను రోడ్డున పడేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఏళ్లుగా అన్ని చట్టపరమైన పత్రాలతో నివసిస్తున్న వారి ఇళ్లను టార్గెట్ చేస్తూ, భయభ్రాంతులకు గురి చేస్తూ బుల్‌డోజర్ పాలన నడుపుతున్నట్లు పేర్కొన్నారు.బుల్డోజర్ విధానం తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వ క్రూరత్వానికి ప్రతిరూపంగా మారిందని లేఖలో ప్రస్తావించారు. అడుగడుగునా చట్టాలను తుంగలో తొక్కుతూ, సహజ న్యాయ సూత్రాలను కాలరాస్తూ తమ పార్టీ ముఖ్యమంత్రి పాలన కొనసాగుతుందని విమర్శించారు. బుల్డోజర్లు 100 ఏళ్ల క్రితం నుంచి ఇళ్లను, కార్యాలయాలను, రహదారులను ఇతర నిర్మాణాలను నిర్మించడానికి ఉపయోగించేవారని, కానీ ఇప్పుడు జాతీయ పార్టీలైన బీజేపీ, కాంగ్రెస్‌లు నిర్మాణాలను కూల్చేందుకు ఉపయోగించడం దుర్మార్గమని మండిపడ్డారు.

## ప్రతీ ఒక్కరూ గుండె ఆరోగ్యం పట్ల అవగాహన కలిగి ఉండాలి




ఇయ్యాల్టి న్యూస్, హనుమకొండ, సెప్టెంబర్ 30: ప్రతి ఒక్కరూ గుండె ఆరోగ్యం పట్ల అవగాహన కలిగి ఉండాలని వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య అన్నారు. వరల్డ్ హార్ట్ డే సందర్భంగా హన్మకొండ హంటర్ రోడ్డులోని మెడికవర్ హాస్పిటల్ లో ఏర్పాటు చేసిన కార్యక్రమం లో మొదటిసారి గుండెకు సంబందించిన అదునాతన ఇంట్రా విజువల్ అల్ట్రా సౌండ్ పరికరాన్ని ఆమె ప్రారంభించారు. అనంతరం ఎంపీ మాట్లాడుతూ.. మన జీవన శైలిలో వచ్చిన మార్పుల కారణంగా వయసుతో సంబంధం లేకుండా గుండె సంబంధిత వ్యాధుల భారిన పడుతున్నారని అన్నారు. ఒకప్పుడు 50 నుండి 60ఏళ్ళు పైబడిన వారిలోనే హార్ట్ ఎటాక్ లు వచ్చేవని కానీ ఇప్పుడు స్కూల్ విద్యార్థులలో కూడా హార్ట్ ఎటాక్ లు వస్తున్నాయని తెలిపారు. దీనికి కారణం మన ఆహారపు అలవాట్లు, శరీరక శ్రమ లేకపోవడం, మానసిక ఒత్తిడికి గురికావడం వంటివి ప్రధాన కారణాలని ఆమె వివరించారు. ప్రతీ ఒక్కరూ గుండె ఆరోగ్యం పట్ల అప్రమత్తంగా ఉండలాని, నిర్లక్ష్యం చేయకుండా క్రమం తప్పకుండా వైద్య పరీక్షలు చేయించుకోవాలని ఆమె సూచించారు.ఈ కార్యక్రమంలో డాక్టర్ శ్రవణ్ కుమార్, రాంపెల్లి, డాక్టర్ అల్లడి సృజన్, మెడికవర్ హాస్పిటల్ యాజమాన్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

నేషనల్, ఇంటర్నేషనల్ , క్రైం, వైరల్ న్యూస్

ఇయ్యాల్టి NEWS Local 2 GlobaL

https://epaper.eyyaltynews.com/

మంగళవారం 01 అక్టోబరు 2024



# నేడు జమ్మూకాశ్మీర్‌లో తుది విడత పోలింగ్.. ఏర్పాట్లు పూర్తి

ఇయ్యాల్టి న్యూస్, వెబ్ డెస్క్, సెప్టెంబర్ 30: జమ్మూకాశ్మీర్‌లో నేడు మంగళవారం తుది విడత పోలింగ్ జరగనుంది. ఆదివారం ఎన్నికల ప్రచారం ముగిసింది. అక్టోబర్ 1న జరిగే చివరి పోలింగ్‌తో మూడు విడతల ఓటింగ్ ముగుస్తోంది. పోలింగ్ సిబ్బంది.. ఈవీఎంలతో పోలింగ్ బూతులకు చేరుకుంటున్నారు. మరోవైపు ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా భారీగా భద్రతా బలగాలు మోహరించాయి. ఓటర్లు ధైర్యంగా ఓటు వేసేందుకు అధికారులు అన్ని ఏర్పాట్లు చేశారు.జమ్మూకాశ్మీర్‌లో మొత్తం 90 నియోజకవర్గాలు ఉన్నాయి. ఇప్పటికే సెప్టెంబర్ 18, 25 తేదీల్లో 50 నియోజకవర్గాల్లో పోలింగ్ ముగిసింది. ఇక అక్టోబర్ 1న 40 నియోజకవర్గాల్లో ఓటింగ్ జరగనుంది. రెండు విడతల్లో జరిగిన పోలింగ్ ప్రశాంతంగా జరిగింది. ఎలాంటి గొడవలు, ఉద్రిక్తతలు లేకుండా కూల్‌గా ముగిశాయి. మంగళవారం జరిగే పోలింగ్ కోసం కూడా అధికారులు ఏర్పాట్లు చేశారు. ఓటర్లకు అన్ని విధాలా వసతులు కల్పించారు. ఎన్నికల ఫలితాలు మాత్రం అక్టోబర్ 8న విడుదల కానున్నాయి.



# ఇకపై ఆవు రాజ్యమాత..

## మహారాష్ట్ర ప్రభుత్వం సంచనల నిర్ణయం



ఇయ్యాల్టి న్యూస్, మహారాష్ట్ర, సెప్టెంబర్ 30:మహారాష్ట్రలో ఎన్నికలకు ముందే అక్కడి ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. దేశవాళీ ఆవులను 'రాజ్యమాత- గోమాత'గా ప్రకటిస్తు ఆదేశాలు జారీ చేసింది. వేద కాలం నుంచి ఆవుల ప్రాముఖ్యతను పరిగణనలోకి తీసుకుంది సర్కార్. మానవ పోషణలో దేశవాళీ ఆవుల పాత్ర కీలకంగా ఉంది. వాటి పాల ప్రాముఖ్యత, ఆయుర్వేద, పంచగవ్య చికిత్సలు, సేంద్రియ వ్యవసాయంలో ఆవు ఎరువుల వినియోగం ఉంది. ఎన్నో రకాలుగా దేశవాళీ ఆవులు ఉపయోగ పడుతున్నాయి.దీంతో రాష్ట్ర వ్యవసాయం, పాడి పరిశ్రమ అభివృద్ధి, పశు సంవర్ధకాల్లో దేశీయ ఆవుల ప్రాముఖ్యతను పరిగణనలోకి తీసుకున్నట్లు సంబంధిత అధికారులు తెలిపారు. మహారాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న ఈ నిర్ణయం.. భారత సమాజంలో ఆవుల ఆధ్యాత్మిక, శాస్త్రీయ, చారిత్రక ప్రాముఖ్యతను తెలియజేస్తుంది. ఈ నిర్ణయం వల్ల ఎన్నో ఉపయోగాలున్నాయని చెప్పుకొచ్చారు.



# దేవుడా..కూల్ డ్రింక్ తో ఆమ్లెట్ అంట....!

ఇయ్యాల్టి న్యూస్, వెబ్ డెస్క్, సెప్టెంబర్ 30: సోషల్ మీడియా అంటేనే వింతలు, విచిత్ర ప్రయోగాలకు కేరాఫ్..ఇక్కడ ప్రతిరోజూ అనేక రకాల వైరల్ వీడియోలు అప్‌లోడ్ అవుతుంటాయి. అలాంటి వీడియోల్లో కొన్ని ఫుడ్డుకు సంబంధించినవి కూడా ఉన్నాయి. ఆహారం తయారీలో రోజుకో కొత్త ప్రయోగం చూపెడుతున్నారు ఫుడ్ బ్లగర్లు. ఆహారం, పానీయాలపై రోజుకో వెరైటీ ప్రయోగాలు చేయడం ప్రారంభించారు. దీనికి సంబంధించిన వీడియో ఒకటి సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. ఏంటీ షాక్ అవుతున్నారా..? కానీ, మీరు విన్నది నిజమే..వీడియో చూసిన తర్వాత, మీరు కూడా షాక్ అవుతారు..ఓహ్ మై గాడ్ అంటూ నెత్తి నోరు బాధుకోవాల్సిందే.. ఈ దృశ్యం చూసిన తర్వాత ప్రతి ఒక్కరూ ఆశ్చర్యపోతారు.

వైరల్ అవుతున్న ఈ వీడియో కోల్‌కతాకు చెందినదిగా తెలిసింది. ఈ వీడియోలో ఓ వ్యక్తి ఆమ్లెట్ తయారు చేసేందుకు కూల్ డ్రింక్ ఉపయోగించారు. ఇందుకోసం ముందుగా స్టౌవ్ పై పెద్ద ప్యాన్ పెట్టుకున్నాడు.. అది వెడెక్కిన తరువాత అందులో కూల్ డ్రింక్ పోశాడు.. ఆ తరువాత కావాల్సినన్ని కోడి గుడ్లను కొట్టి పోశాడు. వీటన్నింటిని బాగా మిక్స్ చేశాడు. అది బాగా వెడెక్కి చిక్కబడిన తరువాత దానిపై టమాటా, పచ్చిమిర్చి, కొత్తిమీర, పుదీనా, ఉప్పు కారం కావాల్సిన అన్నీ ఇంగ్రిడియెంట్స్ వేసుకున్నాడు..చివరకు..పోయ్యిపై ఈ మిశ్రమానంత బాగా ఉడికించాడు.. ఎగ్ బాగా ఉడికిన తరువాత దాన్ని వేడి వేడిగా తామరకు విస్తరిలో సర్వ్ చేస్తున్నాడు. ఇక సోషల్ మీడియాలో వీడియో చూసిన నెటిజన్లు షాక్ అవుతున్నారు. వామ్మో ఇదెక్కడి ప్రయోగంరా సామీ అంటూ నోరెళ్ల బెడుతున్నారు. ఈ వ్యక్తి వెరైటీ స్టైల్‌లో ఆమ్లెట్‌ను తయారు చేస్తున్నాడని మరికొందరు వాపోతున్నారు. అది టేస్ట్ చూద్దామని కూడా ఇప్పుడు చాలా మంది అక్కడికి వెళ్తున్నారు.




## వీడికి పైత్యం ముదిరింది....

# సైన్ బోర్డ్ పైకెక్కి పుల్ అప్స్ ...?

ఇయ్యాల్టి న్యూస్, వెబ్ డెస్క్, సెప్టెంబర్ 30:సోషల్ మీడియా విస్తృతి పెరిగిన తర్వాత ప్రతిఒక్కరికి రీల్స్ పిచ్చి పెరిగిపోయింది. సోషల్ మీడియాలో పాపులర్ అవ్వాలని ప్రాణాలకు సైతం తెగించి రీల్స్ చేస్తున్నారు. లైక్స్ కోసం లైఫ్‌ని రిస్క్‌లో పడేసుకుంటున్నారు. అలాంటి ఘటనే ఒకటి ఉత్తరప్రదేశ్‌లో చోటుచేసుకుంది. ఓ యువకుడు రోడ్డుమీద ఉండే సైన్ బోర్డుపైకి ఎక్కి పుల్‌అప్స్ చేశాడు. ప్రస్తుతం ఈ వీడియో సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. ఈ వీడియో చూసిన నెటిజన్లు రకరకాలుగా స్పందిస్తున్నారు.అమేఠీలోని జాతీయ రహదారి 931లో ఓ యువకుడు సైన్‌బోర్డు పైకి ఎక్కి పుల్ అప్స్ తీశాడు. నేల నుంచి 10 మీటర్లకు పైగా ఎత్తులో వేలాడుతూ స్టంట్లు చేశాడు. మరో యువకుడు కూడా పైకి ఎక్కి అతడిని వీడియో తీశాడు. ఏ మాత్రం పట్టు జారినా ప్రాణాలు ప్రమాదంలో పడేవి. సోషల్ మీడియాలో వైరల్ అవుతున్న ఈ వీడియోపై నెటిజన్లు భిన్నరకాలుగా స్పందించారు. ప్రాణాలు చాలా విలువైనవి.. రీల్స్ కోసం ఇలా తెగించడం సరికాదు అని ఒకరు.. "రీల్స్ కోసం ప్రమాదక స్టంట్లు చేస్తూ ప్రాణాలు కోల్పోయిన ఘటనలు చూసినా.. కొందరిలో మాత్రం మార్పు రావడం లేదని మరొకరు.. రీల్స్ కోసం ఇలాంటి అనాలోచిత చర్యలకు పాల్పడుతున్న వారిపై చర్యలు తీసుకోవాలి అంటూ కొందరు పోస్టులు పెట్టారు. దీనిపై స్థానిక పోలీసులు స్పందించారు. ఈ ఘటనపై విచారణ జరుగుతోందని తెలిపారు. ఇలాంటి స్టంట్లకు పాల్పడే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

# 'యా.. యా..' ఏందీ..?.. ఇది కాఫీ షాప్ కాదు..

## కోర్టు రూమ్.. న్యాయవాదిపై సీజేఐ ఆగ్రహం



ఇయ్యాల్టి న్యూస్, ఢిల్లీ, సెప్టెంబర్ 30: సుప్రీంకోర్టులో సోమవారం ఒక న్యాయవాది తీరు ప్రధాన న్యాయమూర్తి డీవై చంద్రచూడ్‌కు ఆగ్రహం తెప్పించింది. ఒక కేసు విచారణ సందర్భంగా సీజేఐ ఒక న్యాయవాదిపై ఆగ్రహం వ్యక్తంచేశారు. సదరు న్యాయవాది వాదనలు వినిపించే క్రమంలో పదేపదే 'యా.. యా..' అనడంపై సీజేఐ విస్మయం వ్యక్తం చేశారు. 'యా..' అనే పదం గౌరవప్రదమైన పదం కాదంటూ సీరియస్ అయ్యారు.'మీరు కాఫీ షాప్‌లో లేరు.. కోర్టు రూంలో ఉన్నారు.. పదాలను జాగ్రత్తగా వాడండి.. 'యా..' అనే పదం అంటే నాకు, మా న్యాయమూర్తుల బెంచ్‌కు అలర్జీ. అలాంటి పదాలు వాడేందుకు మిమ్మల్ని మేం అనుమతించం' అంటూ సీజేఐ డీవై చంద్రచూడ్ లాయర్‌కు చీవాట్లు పెట్టారు. సదరు లాయర్ 2018లో సుప్రీంకోర్టులో దాఖలైన ఓ రివ్యూ పిటిషన్‌పై వాదనలు వినిపించడం మొదలుపెట్టారు.ఆ పిటిషన్ రాజ్యాంగంలోని ఆర్టికల్ 32తో ముడిపడినది. భారత పౌరుల ప్రాథమిక హక్కులకు విఘాతం కలిగినప్పుడు, వారికి రాజ్యాంగ పరిహారపు హక్కును కల్పించడమే ఆర్టికల్ 32 ప్రత్యేకత. ఈ పిటిషన్‌లో ప్రతివాదిగా సుప్రీంకోర్టు మాజీ ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ రంజన్ గొగోయ్‌ను పేరును కూడా పిటిషనర్ చేర్చారు. దీనిపై సీజేఐ చంద్రచూడ్ తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు. సుప్రీంకోర్టు మాజీ ప్రధాన న్యాయమూర్తి స్థాయి వ్యక్తి పేరును పిటిషన్‌లో ఎలా చేర్చారని ప్రశ్నించారు.

## దారుణం.. వృద్ధురాలైన కన్న తల్లిని చెట్టుకు కట్టేసి...

# సజీవంగా దహనం చేసిన కుడుకులు...?




ఇయ్యాల్టి న్యూస్, క్రైం, సెప్టెంబర్ 30: నవ మాసాలు మోసి కనిపెంచి, ప్రయోజకులకు చేసిన ఓ తల్లి పట్ల ఆమె ఇద్దరు కొడుకులు దారుణానికి పాల్పడ్డారు. వృద్ధురాలైన కన్న తల్లిని చెట్టుకు కట్టేసి, అనంతరం ఆమెకు నిప్పంటించి సజీవంగా దహనం చేశారు. ఆ తల్లి ఆర్తనాదాలు చేస్తూ మంటల్లో కాలి మరణించింది. త్రిపురలోని చంపక్‌నగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఈ దారుణ సంఘటన చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం..త్రిపురలోని ఖమర్‌బారిలో నివసించే ఇద్దరు వ్యక్తులు శనివారం రాత్రి 62 ఏళ్ల వయసున్న వృద్ధురాలైన తల్లిని చెట్టుకు కట్టేశారు. ఆమెకు నిప్పంటించారు. సమాచారం అందుకున్న పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకున్నారు. కానీ అప్పటికే వృద్ధురాలు మంటల్లో మృతి చెందింది. పోలీసులు మృతదేహాన్ని పోస్ట్‌మార్టం కోసం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ఈ దారుణానికి పాల్పడింది మృతురాలి సొంత కుమారులు కావడం విశేషం. పోలీసులు ఆమె ఇద్దరు కుమారులను అరెస్ట్ చేసి, స్టేషన్‌కు తరలించారు.మృతురాలి భర్త ఏడాదిన్నర కిందట మరణించాడు. అప్పటి నుంచి తన ఇద్దరు కుమారులతో కలిసి జీవిస్తున్నట్లు పోలీసులు తెలిపారు. ఆమె మరో కుమారుడు అగర్తలాలో ఉంటున్నట్లు తెలిపారు. కుమారులను అదుపులోకి తీసుకున్నామని, కుటుంబ కలహాలే ఈ దారుణ హత్యకు దారితీసి ఉంటాయని అనుమానిస్తున్నట్లు పోలీసులు తెలిపారు. ఈ సంఘటన చంపక్‌నగర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని ఖమర్‌బారిలో శనివారం రాత్రి జరిగినట్లు వారు తెలిపారు. వారిని సోమవారం కోర్టులో హాజరు పరగా.. విచారణ కోసం పోలీసు రిమాండ్ కోరారు. దీంతో ఇద్దరు నిందితులను పోలీసులు జైలుకు తరలించారు. ఈ కేసు ప్రస్తుతం దర్యాప్తులో ఉంది.

# పక్కింటి బాలికపై యువకుడు రేప్..

## ఆగ్రహంతో బాధితురాలి కుటుంబీకులు ఏంచేశారంటే..



ఇయ్యాల్టి న్యూస్, క్రైం, సెప్టెంబర్ 30: ఈ మధ్య కొంతమంది మగాళ్లు మృగాళ్లలా ప్రవర్తిస్తూ అభం,శుభం తెలియని చిన్నారుల జీవితాలను ఆదిలోనే చిదిమేస్తున్నారు. ఇలాంటి ఘటనే తాజాగా సిద్దిపేట జిల్లాలో చోటు చేసుకుంది. ఏడో తరగతి బాలికపై పక్కింట్లో ఉండే యువకుడు లైంగికదాడికి పాల్పడ్డాడు. ఈ దారుణ ఘటన కొమురవెల్లి మండలం గురువన్నపేటలో చోటు చేసుకుంది.గురవున్నపేట గ్రామానికి చెందిన ఏడవ తరగతి చదువుతున్న మైనర్ బాలికపై శుక్రవారం అదే గ్రామానికి చెందిన ఓ యువకుడు అత్యాచారం చేశాడు. కాగా శనివారం బాలికకు కడుపునొప్పి రావడంతో పాటు బ్లీడింగ్ కావడంతో తల్లిదండ్రులు ఆసుపత్రికి తీసుకెళ్లారు. అక్కడ బాలికపై అత్యాచారం జరిగిందని తెలియడంతో కుటుంబ సభ్యులు బాలికను వివరాలు అడిగి తెలుసుకున్నారు. బాలిక కుటుంబ సభ్యులు ఆ యువకుని ఇంటికి వెళ్లి గొడవ చేయగా..యువకునితో పాటు అతని కుటుంబ సభ్యులు ఊరి నుండి పరారైయ్యారు. దీనితో ఆగ్రహించిన బాలిక కుంటుంబ సభ్యులు యువకుని ఇంటి పై దాడి చేసి, ఇంటి పై పెట్రోల్ పోసి నిప్పంటించారు. దీంతో మెయిన్ డోర్‌కి అగ్గి అంటుకుంది. అక్కడే ఉన్న కారు, జేసిబీలపై దాడి చేసి అద్దాలు ధ్వంసం చేశారు. ఈ విషయం తెలుసుకున్న పోలీసులు ఘటనా స్థలానికి చేరుకోని అందర్నీ చెదరగొట్టి గొడవను కంట్రోల్ చేశారు. కాగా ఇప్పటికే నిందితుడు పోలీసుల అదుపులో ఉన్నట్లు పలువురు అనుమానం వ్యక్తం చేస్తున్నారు. ఈ విషయాన్ని పోలీసులు ఇంకా ధ్రువీకరణ చేయలేదు. ప్రస్తుతం కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేపట్టారు. ఇలాంటి వారిని వదిలిపెట్టవద్దని కఠినంగా శిక్షించాలని బాలిక కుటుంబ సభ్యులు డిమాండ్ చేస్తున్నారు.

# అమెరికా వెళ్లే భారతీయులకు గుడ్ న్యూస్.. 2.5 లక్షల వీసా అపాయింట్‌మెంట్స్..!

ఇయ్యాల్టి న్యూస్, వెబ్ డెస్క్, సెప్టెంబర్ 30:అమెరికా వెళ్లాలని అనుకునే భారతీయులకు అగ్రరాజ్యం మరో గుడ్ న్యూస్ చెప్పింది. అదనంగా 2.5 లక్షల వీసా అపాయింట్‌మెంట్లను అందుబాటులో ఉంచుతున్నట్లు తెలిపింది. పర్యటకులు, నైపుణ్యం కలిగిన కార్మికులతో పాటు స్టూడెంట్స్‌కు ఇవి దోహదం చేస్తాయని చెప్పుకొచ్చింది. ఈ మేరకు భారత్‌లోని అమెరికా రాయబార కార్యాలయం సోషల్ మీడియా వేదికగా ఓ ప్రకటనను రిలీజ్ చేసింది.కాగా, తాజాగా రిలీజ్ చేసిన స్లాట్‌ల వల్ల వేలాది మంది భారతీయులు సకాలంలో ఇంటర్వ్యూలు పొందడానికి హెల్ప్ చేస్తుందని అమెరికా రాయబార కార్యాలయం చెప్పుకొచ్చింది. అంతేకాకుండా అమెరికా- భారత్ సంబంధాలను మరింత బలోపేతం చేయడంతో పాటు ప్రయాణాన్ని సులభతరం చేస్తుందని తెలిపింది. వరుసగా రెండో ఏడాది కూడా పది లక్షలకు పైగా నాన్ ఇమ్మిగ్రెంట్ వీసా అపాయింట్‌మెంట్లను యూఎస్ ఎంబసీ చేపట్టింది. ప్రస్తుతం కుటుంబీకులు, బిజినెస్, పర్యటకులపై అమెరికా దృష్టి సారించింది.




ఇయ్యాల్టి NEWS
Local 2 GlobaL
https://epaper.eyyaltynews.com/
మంగళవారం 01 అక్టోబరు 2024



చూసి ముర్వాలే

# ప్రముఖ నటుడు మిథున్ చక్రవర్తికి 'దాదాసాహెబ్ ఫాల్కే అవార్డు'






ఇయ్యాల్టి న్యూస్, సిన్మా, సెప్టెంబర్ 30:సినీ రంగంలో ఎంతో ప్రతిష్టాత్మకంగా భావించే దాదా సాహెబ్ ఫాల్కే అవార్డు ఈ ఏడాది ప్రముఖ నటుడు మిథున్ చక్రవర్తిని వరించింది. ఈ విషయాన్ని కేంద్ర సమాచార, ప్రసార మంత్రిత్వ శాఖ తెలియజేసింది. అక్టోబర్ 8న జరిగే 70వ జాతీయ చలన చిత్ర అవార్డుల వేడుకలో ఈ పురస్కారాన్ని ఆయన అందుకోనున్నట్లు కేంద్ర, సమాచార మంత్రి అశ్విని వైష్ణవ్ ట్వీట్ చేశరు. "మిథున్ చక్రవర్తి సినీ ప్రయాణం ఎంతో మందికి స్ఫూర్తిదాయకం. భారతీయ చిత్ర పరిశ్రమకు ఆయన చేసిన సేవలు గుర్తించి ఈ ఏడాది దాదా సాహెబ్ ఫాల్కే పురస్కారం ఆయనకు అందించాలని జ్యూరీ నిర్ణయించింది" అని వైష్ణవ్ సోషల్ మీడ్మిలో రాసుకొచ్చారు. పశ్చిమబెంగాల్‌కు చెందిన మిథున్ చక్రవర్తి బాలీవుడ్‌లో ఎన్నో సినిమాల్లో నటించారు. హీరోగానే కాకుండా సహాయనటుడిగా, విలన్‌గా తనదైన ముద్ర వేశాడు. 1976లో 'మృగాయ'తో నటుడిగా మారారు. మొదటి సినిమాతోనే ఉత్తమ నటుడిగా జాతీయ అవార్డు అందుకున్నారు. హిందీలోనే కాకుండా బెంగాలీ, కన్నడ, తెలుగు, ఒరియా, భోజ్‌పురి బాషల్లోనూ ఆయన నటించారు. తన కెరీర్‌లో మూడు సార్లు జాతీయ అవార్డులను సొంతం చేసుకున్నారు.

# మెటాలిక్ కో ఆర్డ్ సెట్‌లో హాట్‌గా జాన్వీ..

## సిల్వర్ మెర్మైడ్‌లా ఉందంటూ



ఇయ్యాల్టి న్యూస్, సిన్మా, సెప్టెంబర్ 30: జాన్వీ కపూర్ తన లేటెస్ట్ ఫోటోలను ఇన్‌స్టాలో షేర్ చేసింది. మెటాలిక్ కోఆర్డ్ సెట్‌లో జాన్వీ సూపర్ హాట్?గా కనిపించింది.

# రామ్‌చరణ్ 'గేమ్ ఛేంజర్' నుంచి 'రా మచ్చా.. మచ్చా' సాంగ్.. గ్రేస్‌ఫుల్ స్టెప్‌లతో అదరగొట్టిన చెర్రీ..




ఇయ్యాల్టి న్యూస్, సిన్మా, సెప్టెంబర్ 30:గ్లోబల్ స్టార్ రామ్‌చరణ్ నటిస్తున్న చిత్రం 'గేమ్ ఛేంజర్'. శంకర్ దర్శకత్వంలో ఈ సినిమా తెరకెక్కుతోంది. కియారా అద్వాణి హీరోయిన్. శ్రీవెంకటేశ్వర క్రియేషన్స్ పతాకంపై దిల్‌రాజు, శిరీష్ లు ఈ చిత్రాన్ని నిర్మించారు. అంజలి, ఎస్‌జే సూర్య, శ్రీకాంత్, జయరాం, సునీల్, సముద్రఖని కీలక పాత్రలను పోషిస్తున్నారు. దాదాపు చిత్రీకరణ పూర్తి చేసుకున్న ఈ మూవీ ప్రస్తుతం నిర్మాణానంతర కార్యక్రమాలను జరుపుకుంటోంది.ఇదిలా ఉంటే.. తాజాగా ఈ చిత్రం నుంచి రెండో పాట రా మచ్చా.. మచ్చా అంటూ సాగే పాటను చిత్ర బృందం విడుదల చేసింది. అనంత శ్రీరామ్ లిరిక్స్ రాయగా నకాష్ అజీజ్ పాటగా తమన్ సంగీతాన్ని అందించాడు. ఈ పాటలో రామ్ చరణ్ ఎంతో గ్రేస్‌తో స్టెప్‌లను వేశాడు. మొత్తంగా పాట అదిరిపోయింది. ప్రస్తుతం యూ ట్యూబ్‌లో దూసుకుపోతుంది. ఈ పాట చిత్రీకరణకు సంబంధించిన విశేషాల గురించి డైరెక్టర్ శంకర్, మ్యూజిక్ డైరెక్టర్ తమన్ ఇటీవల ప్రత్యేకంగా మాట్లాడారు. ఏకంగా 1000కి పైగా జానపద కళాకారులు ఈ పాటలో గ్లోబల్ స్టార్ రామ్ చరణ్‌తో కలిసి డాన్స్ చేసినట్లు తెలిపారు. ఆంధ్రప్రదేశ్, ఒరిస్సా, కర్ణాటక, వెస్ట్ బెంగాల్, జారండ్ రాష్ట్రాలకు చెందిన జానపద కళాకారులు పాటలో భాగమయ్యారని అన్నారు.

# అలేఖ్యా హారిక... హాట్ గా కొత్త ఫోటోలు షేర్..!



ఇయ్యాల్టి న్యూస్, సిన్మా, సెప్టెంబర్ 30: అలేఖ్యా హారిక అంటే కొంత మందికి బిగ్ బాస్ గుర్తుకు వస్తుంది. మరి కొంత మందికి యూట్యూబ్ ఫిలిమ్స్ గుర్తుకు వస్తాయి. ఇప్పుడు ఆమె కొత్త ఫోటోలు షేర్ చేశారు.

# బికినీలో ఆగ్రా రుహాని శర్మ..

## బీచ్‌లో చిల్ అవుతూ..

ఇయ్యాల్టి న్యూస్, సిన్మా, సెప్టెంబర్ 30: రుహాని శర్మ మరోసారి తన హాట్ లుక్స్?తో వచ్చేసింది. బికినీ వేసుకుని బీచ్?లో చిల్? అవుతూ ఫోటోలకు ఫోజులిచ్చింది.




# బాలయ్య సినిమాలో హీరోయిన్ ఛాన్స్ కొట్టేసిన కన్నడ బ్యూటీ

## ..గ్లామరస్ ఫోటోలతో హీట్ ఎక్కిస్తున్న భామ



ఇయ్యాల్టి న్యూస్, సిన్మా, సెప్టెంబర్ 30: శ్రద్ధా శ్రీనాథ్... కన్నడ అమ్మాయి. ఇప్పుడు నట సింహం నందమూరి బాలకృష్ణతో నటించే అవకాశం కొట్టేసింది. ఇంతకీ, ఆ అమ్మాయి తెలుగులో ఏయే సినిమాలు చేసింది? ఏమిటి? అనే వివరాల్లోకి వెళితే...



# శివపార్వతులుగా కనిపిస్తున్న నాగచైతన్య, సాయి పల్లవి..

## ఫోటోలు వైరల్.. తండేల్ కోసం శివరాత్రి స్పెషల్ సాంగ్..

ఇయ్యాల్టి న్యూస్, సిన్మా, సెప్టెంబర్ 30:నాగ చైతన్య, సాయి పల్లవి జంటగా తండేల్ సినిమా చేస్తున్న సంగతి తెలిసిందే. గీత ఆర్ట్స్ బ్యానర్ లో బన్నీ వాసు నిర్మాణంలో చందూ మొండేటి దర్శకత్వంలో తండేల్ సినిమా భారీగా తెరకెక్కుతుంది. శ్రీకాకుళంలోని కొంతమంది మత్సకారుల నిజ జీవిత కథ నుంచి ఈ సినిమా రాసుకున్నారు.ఇప్పటికే తండేల్ నుంచి రిలీజయిన గ్లింప్స్ సినిమాపై అంచనాలు నెలకొల్పింది. ప్రస్తుతం ఈ సినిమా షూటింగ్ శరవేగంగా జరుగుతుంది. తాజాగా ఈ సినిమాలో శివరాత్రి సాంగ్ చిత్రీకరించారు. శ్రీకాకుళం దగ్గర్లోని శ్రీ ముఖలింగం శివుని ఆలయంలో శివరాత్రి వేడుకలు ఘనంగా చేస్తారు. ఆ వేడుకల సీన్ సినిమాలో ఉండటంతో శివరాత్రి కోసం స్పెషల్ సాంగ్ చేసారు. దాదాపు 1000 మంది ఆర్టిస్టులు, డ్యాన్సర్లతో కలిపి ఈ సాంగ్ షూట్ చేసారు. తాజాగా షూటింగ్ నుంచి కొన్ని ఫోటోలు రిలీజ్ చేసారు మూవీ యూనిట్. ఈ ఫోటోల్లో నాగ చైతన్య, సాయి పల్లవి నృత్యం చేస్తున్నట్టు, వెనకాల డ్యాన్సర్లు, వెనకాల అర్ధనారీశ్వర రూపంలో శివుడి విగ్రహం ఉండటంతో ఈ సాంగ్ ని భారీగా చిత్రీకరిస్తున్నట్టు తెలుస్తుంది. ఇక ఈ ఫోటోల్లో నాగచైతన్య, సాయి పల్లవిలను చూస్తుంటే శివపార్వతులు వచ్చి నాట్యం చేస్తున్నారేమో అన్నట్టు ఉంది అంటున్నారు ఫ్యాన్స్. ప్రస్తుతం ఈ ఫోటోలు వైరల్ గా మారాయి.

PUBLISHED AND PRINTED BUY K.RAKESH. ON BEHALF OF RRR MEDIA ..Editor : **RR RATHNA**, Address.Patel Nagar Chowrastha, Amberpet, Hyderabad,Telangana - 500013.
**RNI NO. T/TG/2024/ 1093** ..Mobile No : 7013794396, 9949152838 ,Website : www.eyyaltynews.comEMAIL ..ramannews9@gmail.com.